# నేడు పరివర్తన్ ఫౌండేషన్ గిడ్డంగికి శంకుస్థాపన

కొల్లూరు, జులై 30 (న్యూస్‌టుడే): పరివర్తన్ ఫౌండేషన్ రైతుల పంటలు నిల్వ చేసుకోవటానికి నిర్మించనున్న గిడ్డంగి శంకుస్థాపన కార్యక్రమం శుక్రవారం ఉదయం జరగనుంది. మండల పరిధిలోని జువ్వలపాలెంలో గిడ్డంగి నిర్మాణం చేపట్టను న్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం పరివర్తన్ ఫౌండేషన్ ఇప్పటికే ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రం ఏర్పాటు, పేద విద్యార్థులకు ఆర్థిక సాయం, ఆదరణలేని పేదలకు నెలవారీ భత్యం, భూసార పరీక్షలు నిర్వహించి సేవా కార్యక్రమాలు ప్రారంభించిన సంఘటన పాఠకులకు విదితమే. ప్రస్తుతం నిర్మించనున్న గిడ్డంగి రైతులకు అందుబాటులోకి వస్తే కొల్లూరు, భట్టిప్రోలు మండలాల రైతులు పండిం చిన పంటలు నిల్వ చేసుకుని, గిట్టుబాటు ధర లభించినప్పుడు అమ్ముకునే అవకాశం లభిస్తుంది. శంకుస్థాపన కార్యక్రమానికి రైతులు హాజరై విజయవంతం చెయ్యాలని జువ్వలపాలెం సర్పంచి శ్రీనివాసరావు కోరారు.

# 502.10 అడుగులకు చేరిన నీటిమట్టం

**విజయపురిసౌత్, న్యూస్‌టుడే:** నాగార్జునసాగర్ నీటిమట్టం గురువారం సాయంత్రం 6 గంటలకు 502.10 అడుగులకు చేరింది. ఇది 190.45 టీఎంసీ లకు సమానంగా ఉంది. సాగర్ ప్రధాన జలవిద్యుత్తు కేంద్రానికి 14,970 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి సాగర్ జలాశయా నికి 8420 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. శ్రీశైలం నీటి మట్టం 850.20 అడుగులకు చేరింది. ఇది 119.58 టీఎంసీలకు సమానంగా ఉంది. జూరాల నుంచి శ్రీశైలం జలాశయానికి 23,100 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.